పరిస్థితులను అంచనా
వేయకపోవడంతో భారీ మూల్యం



# మానేరు జనత®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

29.5.2026 శుక్రవారం Friday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 31 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



# ఎట్టకేలకు సిద్ధరామయ్య రాజీనామా

**గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత**

**అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన**

**జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి**

కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్దరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు.

## సిద్ధరామయ్యకు డీకే పాదాభివందనం

**బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో ఘటన**

# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

**మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు**

**తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత**

**ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక**

**కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే!**

**విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ**



**జనతా న్యూస్, హైదరాబాద్,మే28 :** హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు.ముఖ్యమంత్రి

మిగతా 2 లో

## ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు

**అన్ని శాఖల లబ్ధిదారుల డేటా సమీకరణ**

**పారదర్శక సేవలకు ప్రత్యేక చర్యలు**

**రాష్ట్ర సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ**

02



## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

**కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోదీ సమీక్ష**



## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

**కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు**

**ధాన్యం కొరుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

02



## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు

**కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం**

### త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

**కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీం నోటీసులు**

.. వివరాలు 4లో

### క్వారంటైన్ నిబంధనల్లో లోపాలు!?

**భారత మామిడిపై జపాన్ నిషేధం**

.. వివరాలు 4లో



## హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

**చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం**

**అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి**

**ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు**

**ప్రపంచ భద్రత కోసం ప్రయత్నిస్తున్నాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు**

# ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

**డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది**

**పొంగులేటి సవాల్‌పై కేటీఆర్ ప్రతిసవాల్**



సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు.



## దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

**నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు**

**భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం**

**మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు.

# ఎకరం రూ.237 కోట్లు..

## రాయదుర్గంలో రియల్ సంచలనం

**హైదరాబాద్,మే28 :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారుతున్న భాగ్యనగరం తన రికార్డులను తానే తిరగరాస్తోంది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ-వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది. రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్‌లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

## నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు

## భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం

## మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి

**హైదరాబాద్,మే28 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

# జూన్ 2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

## ఎంపిలను కలిసి విన్నవించిన జెఎసి నేతలు

## ఆర్టీసీ విలీనంపై స్పష్టత కోరుతూ 1న ఇందిరాపార్క్ వద్ద దీక్ష

## తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రకటన

**హైదరాబాద్,మే28 :** ఆర్టీసీ ఎన్నికల కంటే ముందుగానే జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రభుత్వం ప్రకటించాలని టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి, ఎంపీ రఘురామ్‌రెడ్డిని జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి ఇటీవల ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు జరిగిన తరువాతనే విలీనం ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగిన నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, యాదగిరి, బాబు, బుద్ద విశాల్, రవికిరణ్ పాల్గొన్నారు.ఇదిలావుంటే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లుగా అపాయింటెడ్ డే ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూన్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సామూహిక దీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. యూనియన్ ఎన్నికలకు ముందుగా ఉద్యోగుల పక్రియ పూర్తి చేయాలని.. 2026 మే 1 నుంచి అపాయింటెడ్ డే ప్రకటించాలని టీజేఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. అపాయింటెడ్ డే కంటే ముందుగా యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించడంతో ఉద్యోగుల్లో అయోమయం నెలకొందని వారు అభిప్రాయపడ్డారు. జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్క్ వద్ద దీక్ష నిర్వహించనున్నట్లు టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్రకార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ప్రభుత్వంలో విలీనం కోరుకునే ఉద్యోగులంతా యూనియన్లకు అతీతంగా ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య కూడా మద్దతు ప్రకటించింది. యాజమాన్యం వద్ద పరిష్కారం కావాల్సిన 29 సమస్యలపై చర్చలు కొనసాగుతున్న సమయంలో ఎన్నికలకు వెళ్లడం వల్ల కార్మికులు నష్టపోతారని కార్మిక సమాఖ్య నాయకులు కె.రాజిరెడ్డి తెలిపారు. విలీనం అనం తరం యూనియన్లు కొనసాగితే ఎన్నికల అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. విలీనానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించే కమిటీలో ప్రతి యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అపాయింటెడ్ డే ప్రకటించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

# జడ్చర్ల వద్ద అర్ధరాత్రి రెండు బస్సుల ఢీ

## ప్రమాదంలో ఒకరు మృతి: 14మందికి గాయాలు

మహబూబ్‌నగర్,మే28 : మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సును.. బెంగళూరు వైపు వెళ్తున్న మరో ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో 14 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తిని తిరుపతి రిటైర్డ్ డీఎస్పీ సాంబశివారెడ్డి కుమారుడు అశోక్ రెడ్డిగా గుర్తించారు. అశోక్‌రెడ్డి మృతి వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ప్రమాదానికి అధిక వేగం, డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

మొదటి పేజీ తరువాయి



రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు.సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు.కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు.జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పలువురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.

# ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు

## అన్ని శాఖల లబ్ధిదారుల డేటా సమీకరణ

## పారదర్శక సేవలకు ప్రత్యేక చర్యలు

## రాష్ట్ర సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ

**హైదరాబాద్,మే28 :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు.ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలన్నారు.

లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ ఉండాలని సీఎం సూచించారు ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డ్ తో లింక్ చేయాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్ట్‌లు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

## కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు

## ధాన్యం కొరుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్



**హైదరాబాద్,మే28 :** తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్దాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు పక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపోతే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర సమీక్ష నిర్వహించామని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం ఉపేక్షించబోదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కొనుగోలు చేసిన 57 లక్షల టన్నుల ధాన్యంలో 44.67 లక్షల టన్నులు దొడ్డు రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల టన్నులు సన్న రకాల ధాన్యం అని మంత్రి పేర్కొన్నారు. ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేందుకు ఇసుక సరఫరా చేసే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు.

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

## నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు

## భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం

## మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి



**హైదరాబాద్,మే28 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

# హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత!

## ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం!

**న్యూఢిల్లీ,మే28 :** ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధి మరోసారి రణక్షేత్రంగా మారింది. ఇరాన్ సైనిక చర్యలను అడ్డుకునేందుకు మెరుపు దాడులు నిర్వహించింది అమెరికా. బుధవారం అర్ధరాత్రి అత్యంత కీలకమైన స్థావరాలపై డ్రోన్లతో విరుచుకుపడింది. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలో ని ఇరాన్ నియంత్రణ కేంద్రమే లక్ష్యంగా జరిగిన ఈ దాడులు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితిని మరింత పెంచుతూ అమెరికా సైన్యం ఇరాన్ భూభాగంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ ప్రయోగించిన నాలుగు వన్‌వే అటాక్ డ్రోన్లను అమెరికా సెంట్రల్ కమాండ్ దళాలు గాలిలోనే అడ్డుకుని ధ్వంసం చేశాయి. దీనికి కొనసాగింపుగా, ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నౌకాశ్రయ నగరం సమీపంలో ఉన్న ఒక గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై అమెరికా క్షిపణి దాడులు చేసింది. ఈ దాడుల వల్ల ఐదో డ్రోన్ ప్రయోగాన్ని అమెరికా అడ్డుకోగలిగింది. ఈ దాడులు కేవలం ఆత్మరక్షణ కోసం చేసినవని అమరికా స్పష్టం చేసింది. అమెరికా అధికారుల కథనం ప్రకారం బంద్ అబ్బాస్ సమీపంలోని ఆ కేంద్రం నుంచి అమెరికా నౌకలపై మరిన్ని డ్రోన్లను ప్రయోగించేందుకు ఇరాన్ సిద్ధమమవుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణించే వాణిజ్య నౌకలకు, అమెరికా సైనిక బలగాలకు ఈ కేంద్రం వల్ల తీవ్రమైన ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో ముందస్తు జాగ్రత్తగా ఈ డిఫెన్సివ్ స్ట్రైక్స్ నిర్వహించినట్టు వైట్ హౌస్ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో బందర్ అబ్బాస్ ప్రాంతంలో భారీ పేలుళ్లు జరిగాయి. అమెరికా క్షిపణులు ఇరాన్ సైనిక మౌలికసదుపాయాలను తాకగానే ప్రాంతంలోని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. కనీసం మూడు భారీ పేలుళ్లు జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్ పూర్తి చేసిందని, దీని వల్ల డ్రోన్ల ముప్పు తొలగిపోయిందని ప్రకటించాయి. ఈ దాడులు జరుగుతున్న టైంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ఫ్రీఫాల్లో ఉందని, అక్కడ ద్రవ్యోల్బణం 250 శాతానికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత బలహీన స్థితిలో ఉందని, వారు శాంతి చర్చల కోసం తహతహలాడుతున్నారని ట్రంప్ అభిప్రాయపడ్డారు. చర్చల పేరుతో ఇరాన్ చేస్తున్న ప్రచారాన్ని ట్రంప్ ఖండించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను నియంత్రించేదుకు ఒమన్, ఇరాన్ మధ్య ఒప్పంద కుదిరిందన్న వార్తలను వైట్ హౌస్ తోసిపుచ్చింది. అటువంటి మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ఏదీ లేదని, అది కేవలం కల్పితమని స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి ఒక అంతర్జాతీయ జలమార్గమని, దానిపై ఏ ఒక్క దేశం నియంత్రణను అమెరికా అంగీకరించబోదని ట్రంప్ కచ్చితమైన హెచ్చరికలు జారీ చేశారు. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా బాధ్యత వహిస్తుంది. ఇక్కడ చిన్నపాటి ఉద్రిక్తత తలెత్తినా అది అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గత మూడు నెలలుగా కొసాగుతున్న ఈ ఘర్షణల వల్ల ఇప్పటికే ఇంధన ధరలు పెరిగాయి. ఈ ఘర్షణలు ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు నిత్యకృత్యమయ్యాయి. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ప్రస్తుతం నామమాత్రంగానే కనిపిస్తోంది.

మరోవైపు ప్రపంచ రాజకీయ చదరంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈసారి ఒమన్‌ను టార్గెట్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రపంచ చమురు సరఫరాలకు అత్యంత కీలకమైన హోర్మూజ్ జలసంధిపై పట్టుకోసం ఏ దేశమైనా ప్రయత్నిస్తే వారిని ఉఫ్ అని ఊదేస్తామంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ సమాజంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వివాదం కేవలం సముద్ర జలాలకే పరిమితం కాలేదు. పశ్చిమాసియాలో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరాలంటే గల్ఫ్ దేశాలు కచ్చితంగా అబ్రహం ఒప్పందాన్ని చేర్చాల్సిందేనంటూ కండిషన్ పెట్టారు. వారు మాకు బాకీ పడి ఉన్నారు అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అమెరికా విదేశాంగ విధానంలో రాబోయే పెను మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి. మే 28న జరిగిన కేబినెట్ సమావేశంలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిని ఇరాన్, ఒమన్ కలిసి ఉమ్మడిగా నియంత్రించే ప్రతిపాదన వ్యవస్థ గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన అత్యంత కఠినంగా స్పందించారు. హోర్ముజ్ అనేది అంతర్జాతీయ జలక్షేత్రం. దీనిని ఎవరూ తమ గుప్పిట్లో ఉంచుకోలేరు. ఒమన్ కూడా మిగిలిన దేశాల్లానే ప్రవర్తించాలి. లేదంటే మేం వారిని తుడిచిపెట్టేయాల్సి వస్తుంది అని నేరుగా హెచ్చరించారు. మరోవైపు ఇరాన్ వ్యవహారంలో ట్రంప్ ఒక వ్యూహాత్మక లింక్ పెట్టారు. సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్తాన్, టర్కీ వంటి దేశాలు ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణీకరించే అబ్రహం ఒప్పందాలపై సంతకం చేస్తేనే ఇరాన్‌తో ఏదైనా డీల్ కుదురుతుందని ఆయన స్పష్టం చేశారు. దీని వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి ప్రపంచంలోని మొత్తం చమురు వాణిజ్యంలో సుమారు 20-30 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతోంది. దీనిపై ఇరాన్ లేదా ఇతర దేశాల పట్టు పెరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అమెరికా చేతుల్లో ఉండదు. తన మొదటి పదవీ కాలంలో ఇజ్రాయెల్- అరబ్ దేశాల మధ్య కుదిర్చిన అబ్రహం ఒప్పందాలను ట్రంప్ తన గొప్ప విజయంగా భావిస్తారు. ఇప్పుడు దీనిని పాకిస్తాన్, టర్కీ వంటి దేశాలకు కూడా విస్తరించడం ద్వారా ఇరాన్‌ను ఒంటరి చేయాలనేది ఆయన ప్లాన్. ఇరాన్‌పై ఒత్తిడి, సైనిక ఒత్తిడిని పెంచడం ద్వారా తమ అణ్వాయుధ కార్యక్రమాలను విడిచిపెట్టేలా చూడటమే అంతిమ లక్ష్యం. ట్రంప్ తన ప్రత్యేక దూతలు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లను ఇప్పటికే రంగంలోకి దించారు. రాబోయే కొద్ది నెలల్లో గల్ఫ్ దేశాలపై ఈ ఒప్పందాల కోసం తీవ్రమైన ఒత్తిడి రానుంది. ముఖ్యంగా సెప్టెంబర్ 2025 నాటికి ఈ ప్రాంతంలో కొత్త పన్ను విధానాలు, రక్షణ ఒప్పందాలు అమల్లోకి రానున్న వేళ ఈ లోపే ప్రపంచ కూటమి ఏర్పాటు చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. హోర్ముజ్ జలసంధిలో స్వల్ప ఉద్రిక్తత తలతెత్తినా పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ ధరలు పెరగడం చూస్తూనే ఉన్నాం. సౌదీ అరేబియా ఇప్పటికే పాలస్తనా దేశం ఏర్పడితే ఇజ్రాయెల్ దేశంతో ఒప్పందం చేసుకుంటామని చెబుతోంది. పాకిస్తాన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఇప్పుడు ట్రంప్ హెచ్చరికలతో ఈ దేశాలు తమ నిర్ణయాలను మార్చుకుంటాయా లేదా అమెరికాపై ఎదురుతిరుగుతాయా అనేది ఆసక్తిగా మారింది. తుడిచిపెట్టేస్తాం అంటూ చేసిన హెచ్చరిక బెదిరింపులేనా లేదా నిజంగానే సైనిక చర్యల ఉంటుందా అనే భయాందోళన ప్రపంచవ్యాప్తంగా మొదలైంది.

## పునర్వియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ పరీక్షను విజయవంతం

**అబ్యోమ్ స్పేస్‌టెక్, స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన**

**హైదరాబాద్,మే28 :** భారత అంతరిక్ష పరిశోధన రంగంలో హైదరాబాద్ మరోస్తారి సత్తా చాటింది. నగరానికి చెందిన అబ్యోమ్ స్పేస్ టెక్ అండ్ డిఫెన్స్ స్టార్టప్, దేశంలోనే తొలి పూర్తి స్థాయి స్వదేశీ పునర్వినియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ క్వాలిఫికేషన్ టెస్ట్ క్యాంపెయిన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మే 27 బుధవారం నాడు మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లాలోని శామీర్‌పేటలో ఉన్న కంపెనీకి చెందిన కమర్షియల్ టెస్ట్ ఫెసిలిటీ వద్ద ఈ పరీక్షలు జరిగాయి. సాధారణంగా రాకెట్ ఇంజిన్లను ఒకసారి వాడిన తర్వాత అవి పనికిరాకుండా పోతాయి. కానీ, అబ్యోమ్ స్పేస్ టెక్ అభివృద్ధి చేసిన ఈ ఇంజిన్ మళ్లీ మళ్లీ వాడుకోవడానికి వీలుగా రూపొందించారు. ఈ స్టార్టప్ తన సొంత సాంకేతికతతో, ఎవరి సాయం లేకుండా ఫ్లైట్ రెడీ క్రయోజెనిక్ ఇంజిన్, హోప్ వీటీవీఎల్ పునర్వినియోగ రాకెట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ మైలురాయిని అధిగమించింది. పునర్వినియోగ రాకెట్ల వల్ల అంతరిక్ష ప్రయోగాల వ్యయం భారీగా తగ్గుతుంది. ఇంజిన్ సిస్టమ్స్, కంట్రోల్ ఆర్కిటెక్చర్, డేటా సేకరణ వ్యవస్థలు ఇలా అన్నీ మన దేశంలోనే, అబ్యోమ్ శాస్త్రవేత్తల చేతుల్లోనే రూపొందాయి. విదేశీ సాంకేతికతపై ఆధారపడాల్సిన అవసరం తప్పింది. ఇది కేవలం పౌర అవసరాలకే కాకుండా రక్షణ రంగంలో కూడా వ్యూహాత్మక ప్రయోజనాలను అందిస్తుంది. బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్‌లోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లో ఈ స్టార్టప్ రూపుదిద్దుకుంది. కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో జైనల్ అబిదీన్ తెలిపిన వివరాల ప్రకారం ఇది కేవలం ఒక ఇంజిన్ పరీక్ష మాత్రమే కాదని, భారత్‌లో స్వదేశీ పునర్వినియోగ ప్రొపల్షన్ వ్యవస్థ నిర్మాణానికి ఇది బలమైన పునాది అని అన్నారు.

## వాహనాలను మాయం చేసే ముఠా అరెస్టు!

**హైదరాబాద్,మే28 :** హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు కునుకులేకుండా చేస్తున్న ఒక భారీ అంతర్రాష్ట్ర ముఠా ఆగడాలను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అడ్డుకున్నారు. పక్కా ప్లానింగ్‌తో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భారీ వాణిజ్య వాహనాలను మాయం చేస్తున్న ఈ ముఠా నెట్‌వర్క్ హర్యానా నుంచి మహారాష్ట్ర వరకు విస్తరించి ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు కీలక నిందితులు చిక్కారు. మావల బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు సాధారణంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో తెల్లటి టయోటా ఎటియోస్ కారు అనుమానాస్పదంగా కనిపించింది. పోలీసులను చూడగానే ఆ కారులో ఉన్న వారు పరారయ్యేందుకు ప్రయత్నించారు. అయితే అప్రమత్తమైన పోలీస్ బృందం వారిని వెంబడించి ముగ్గురును అదుపులోకితీసుకున్నారు. వారిని విచారిస్తే దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ వాహనాల చోరీల వెనుక ఉన్న అసలు రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన నిందితులు అంతరాష్ట్ర నేరాల్లో ఆరితేరిన వారు. హర్యానాకు చెందిన సలీం వృత్తిరీత్యా ట్రక్ డ్రైవర్. హైవేలపై వాహనాల కదలికలపై ఇతనికి పూర్తి అవగాహన ఉంది. రెండో వ్యక్తి నఫీస్ ఖాన్. హర్యానాలోని మేవాత్ జిల్లాకు చెందిన ఇతను కూడా ట్రక్ డ్రైవరే. భారీ వాహనాలను సులువుగా నడపడంలో దిట్ట. ఇంతియాజ్ మూడోవాడు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన మెకానికక్. వాహనాల లాక్ సిస్టమ్‌ను వైరింగ్‌ను నిమ్షిల్లో ఛేదించడం ఇతని స్పెషాలిటీ. వీరితోపాటు మరో ఏడుగురు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు వారిపై కేసులు పెట్టారు. తమ వద్ద ఉన్న టయోటా కారులో వివిధ రాష్ట్రాల హైవేలపై తిరుగుతూ పెట్రోల్ బంకులు, లేదా నిర్మానుష్య ప్రాంతాల్లో పార్క్ చేసిన ఐషర్, టిప్పర్ వంటి భారీ వాహనాలను లక్ష్యంగా చేసుకుంటారు. మెకానిక్ సహాయంతో వాహనం తలుపు గ్లాస్ పగులగొట్టి స్టీరింగ్ లాంగ్ విరగ్గొడతారు. ఇగ్నిషన్ వైరింగ్‌ను కట్ చేసి డైరెక్ట్ కనెక్షన్ ద్వారా వాహనాన్ని స్టార్ట్ చేస్తారు. దొంగలించిన వాహనాన్ని వెంటనే మహారాష్ట్ర లేదా గుజరాత్ రాష్ట్రాలకు తరలిస్తారు. దొంగలించిన వాహనాన్ని కేవలం గంటల వ్యవధిలోనే విడిభాగాలుగా విడగొట్టేస్తారు. ఆ భాగాలను విడివిడిగా అమ్మేస్తారు. ఆనవాళ్లు దొరక్కుండా చేస్తారు. నిందితుల నుంచి ప్రస్తుతం టయోటా కారుతోపాటు మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

# ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళి

**నివాళి అర్పించిన టిడిపి నేతలు, కుటుంబ సభ్యులు**

**హైదరాబాద్,మే28 :** దివంగత మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు, సినీ దిగ్గజం నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ సమిపంలోని ఎన్టీఆర్ గా÷-డ్గ÷న్ వద్ద ఈరోజు (గురువారం) ఆయనకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు, సినీ ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. కటుఉంబ సభ్యులు పలుఉవరు వచ్చి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో ఎన్టీఆర్ గార్డెన్‌కు చేరుకుని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వినమ్రంగా నమస్కరించారు. జూనియర్ ఎన్టీఆర్ రాకతో అక్కడ ఒక్కసారిగా అభిమానుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. తెల్లవారుజామునే భారీ సంఖ్యలో అభిమానులు ఎన్టీఆర్ గా÷-డ్గ÷న్ వద్దకు చేరుకొని తమ అభిమాన నటుడిని చూసేందుకు పోటీ పడ్డారు. 'జై ఎన్టీఆర్ అంటూ అభిమానుల నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు అభివాదం చేస్తూ కాసేపు అక్కడ గడిపారు. ఆయన రాకతో ఎన్టీఆర్ జయంతి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. జూనియర్ ఎన్టీఆర్ రావడంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అభిమానుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్యాంక్ బండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేశారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని టీడీపీ నేతలు కొనియాడారు. సినీరంగంలో ఎన్నో చారిత్రక పాత్రలు పోషించి కోట్లాది అభిమానులను సంపాదించుకున్నారని కీర్తించారు. రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేశారని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజలకు సంక్షేమ పాలన అందించిన నాయకుడిగా ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందని వ్యాఖ్యానించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని టీడీపీ నేతలు తెలిపారు. ఏడాది 103వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. పేదలకు అన్నదానాలు, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశామని టీడీపీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా అభిమానులు ఎన్టీఆర్ సేవలను, జ్ఞాపకాలను పంచుకుంటున్నారు. నివాళి అర్పించన వారిలో నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు ఒకప్పటి టిడిపి నేతలు నాగం జనార్ధన్ రెడ్డి,మోత్కుపల్లి నర్సింహులు, పెద్దిరెడ్డి, మండవ వెంకటేశ్వర రావు తదితరులు నివాళి అర్పించారు.





## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

**డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది**

**పొంగులేటి సవావల్‌పై కేటీఆర్ ప్రతిసవాల్**

**హైదరాబాద్,మే28 :** సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చివరి ధాన్యం గింజవరకు కొంటాం : మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి**

**మంచిర్యాల,మే28 :** తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. చివరి ధాన్యం గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పేర్కొన్నారు. గురువారం చెన్నూరు మండలం బావురావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసారి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్ల పక్రియ కొనసాగుతుందని వివరించారు. పెద్దపల్లిలో మూడు గోడౌన్స్ అలాట్‌మెంట్ చేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. హామాలీల కొరతతో ధాన్యం కొనుగోలులో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. సింగరేణి నుంచి 40 లారీలు, మైనింగ్ శాఖ నుంచి 40 లారీలను కేటాయించామని అన్నారు. మొత్తం 80 లారీలతో త్వరలోనే రైతుల నుంచి చివరి గింజ వరకు ధాన్యం కొని మిల్లులకు తరలిస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా

**ఎఫ్‌సిఐ ద్వారా ఎందుకు కొనరో చెప్పాలి : మండిపడ్డ మంత్రి అడ్లూరి**

**జగిత్యాల,మే28 :** ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గురువారం జగిత్యాల జిల్లాలో మంత్రి అడ్లూరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాలు పేరుతో దోచుకుంటున్నామని బీజేపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భద్రాద్రి రాముడి ఆలయం ముందు మాట్లాడాలని మంత్రి అడ్లూరి సవాల్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ నాయకత్వం సరిగా లేకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డితో కలసి పనిచేద్దామని అన్నారని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురావడంలో కేంద్ర మంత్రులు విఫలమయ్యారని విమర్శించారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి బీజేపీ ఎంపీలు నిధులను తీసుకురావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేశారు. ఇదిలావుంటే ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బక్రీద్ సందర్భంగా ధర్మపురిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రూ.7 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతీయువకులు స్వయం ఉపాధి పొందడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పదో తరగతి, ఇంటర్ పూర్తయిన యువతీయువకులకు స్వయం ఉపాధి కోసం రూ.2 లక్షల రుణాలు బ్యాంకు ద్వారా ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆసక్తి కలిగిన యువత రుణాల ద్వారా స్వయం ఉపాధి పొందాలని మంత్రి కోరారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ ఛైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సంగనభట్ల దినేష్ తదితరులు ఉన్నారు.

## అర్థరాత్రి పోలీస్ కార్యాలయం ముందే దారుణం

**ఒంటరిగా వెలుతున్న యువతిపై ఐదుగురు నేపాలీల దాడి**

**కేకలు వేయడంతో స్థానికులు వచ్చి ఐదుగురికి దేహశుద్ధి**

**హైదరాబాద్,మే28 :** హైదరాబాద్ బషీర్ బాగ్‌లో ఒంటరిగా వెళ్తున్న ఓ యువతి పట్ల కొందరు దుండగులుఅసభ్యంగా ప్రవర్తించారు. బుధవారం రాత్రి బషీర్ బాగ్ సీసీఎస్ కార్యాలయం ఎదురుగా ఈ దారుణం చోటుచేసుకుంది. రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న యువతిని చూసి... ఐదుగురు నేపాలీ యువకులు రెచ్చిపోయారు. నడిరోడ్డుపైనే ఆమె చేయి పట్టి లాగుతూ అసభ్యంగా ప్రవర్తించారు. ఈ ఊహించని పరిణామంతో తీవ్ర భయాందోళనకు గురైన ఆ యువతి.. ధైర్యం చేసి గట్టిగా కేకలు వేసింది.

యువతి అరుపులు విన్న చుట్టుపక్కల ప్రజలు, స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. పారిపోవడానికి ప్రయత్నించిన ఆ ఐదుగురు నేపాలీలను చుట్టుముట్టి నిర్బంధించారు. నడిరోడ్డుపైనే వారికి స్థానికులు దేహశుద్ధి చేశారు. అనంతరం నిందితులను అబిడ్స్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో వీరంతా స్థానికంగా ఉండే ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్నట్లు తేలింది. నిందితులను సునీల్, ఉమేష్, లక్ష్మణ్, పురుషోత్తం, రామ్ గా గుర్తించారు. ఈ ఐదుగురిపై కేసు నమోదు చేసిన అబిడ్స్ పోలీసులు... దర్యాప్తును వేగవంతం చేశారు. నడిరోడ్డుపై, అది కూడా పోలీస్ కార్యాలయం ముందే ఇలాంటి ఘటన జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

## కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోదీ సమీక్ష

**న్యూఢిల్లీ :** అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్–బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్–బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చులు పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలు సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్– అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

# ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి

**న్యూఢిల్లీ :** మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఓ పోస్టు పెట్టారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

## కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

# త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

## కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ :** ఎన్‌సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయ వ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026–27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

# క్వారంటైన్ నిబంధనల్లో లోపాలు!?

## భారత మామిడిపై జపాన్ నిషేధం

**న్యూఢిల్లీ :** భారత మామిడి ఎగుమతిదారులకు జపాన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ సీజన్‌కు గాను భారత మామిడి పండ్ల దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోని క్రిమిసంహారక కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని జపాన్ తనిఖీ బృందం గుర్తించడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామంతో మామిడి ఎగుమతిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని రెహ్మాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్లాంట్‌లో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ (వీహెచ్ టీ) ప్రక్రియలో లోపాలు ఉన్నట్లు జపాన్ అధికారులు గుర్తించారు. పండ్లను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడానికి ఈ ప్రక్రియ చాలా కీలకం. ఈ నేపథ్యంలో, మార్చి 2 తర్వాత జారీ చేసిన భారతీయ సర్టిఫికెట్లతో వచ్చే మామిడి షిప్‌మెంట్‌లను అంగీకరించబోమని జపాన్‌కు చెందిన యొకోహామా ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ నిషేధం కారణంగా కేసర్, అల్ఫాన్సో, లంగ్రా, బంగినపల్లి వంటి ప్రసిద్ధ రకాల ఎగుమతులు నిలిచిపోయాయి. భారత మామిడి ఎగుమతిదారులు ఇప్పటికే పలు సవాళ్లతో సతమతమవుతున్నారు. పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఎగుమతులు 20–30 శాతం పడిపోయాయి. రవాణా ఖర్చులు పెరగడంతో పాటు, కంటైనర్ల కొరత కూడా వేధిస్తోంది. మరోవైపు, దేశంలో తీవ్రమైన వడగాడ్పుల వల్ల పంట దిగుబడి తగ్గింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జపాన్ నిషేధం వారిని మరింత కుంగదీసింది. 1986 నుంచి 2006 వరకు కూడా పండ్ల ఈగల కారణంగా జపాన్ భారత మామిడిపై నిషేధం విధించింది. వీహెచ్ టీ ప్రక్రియను అమలు చేశాకే ఆ నిషేధాన్ని ఎత్తివేశారు. ప్రస్తుత సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం జపాన్‌తో చర్చలు జరుపుతున్నప్పటికీ, ఈ సీజన్‌లో ఎగుమతులు తిరిగి ప్రారంభం కావడం కష్టమేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ అవకాశాన్ని పాకిస్థాన్, వియత్నాం, థాయ్‌లాండ్ వంటి దేశాలు అందిపుచ్చుకుంటున్నాయి.

# ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా

**గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత**

**అధిష్ఠానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన**

**జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి**

**బెంగళూరు :** కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్దరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య దిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.



## సిద్దరామయ్యకు డీకే పాదాభివందనం

### బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో ఘటన

కర్నాటక కాంగ్రెస్‌లో మార్పు అనివార్యమయ్యింది. సిద్ధరామయ్య తన సీఎం పదవి నుంచి తప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బెంగుళూరులో ఆసక్తికర ఘటన చోటుచేసుకున్నది. సీఎం సిద్ధరామయ్యను ఆలింగనం చేసుకున్న డిప్యూటీ సీఎం శివకుమార్ ఆ తర్వాత పాదాభివందనం చేశారు. సిద్ధరామయ్య కాళ్లను మొక్కి డీకే శివ.. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ సమయంలో ఈ ఘటన జరిగింది. గురువారం రాష్ట్ర గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లోట్ అపాయింట్‌మెంట్ సిద్ధరామయ్య తీసుకున్నారు. ఉదయం తన క్యాబినెట్ మిత్రులకు సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందు ఏర్పాటు చేశారు. తన అధికార నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో పాటు ఆయన క్యాబినెట్ మిత్రులు కూడా బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు హాజరయ్యారు. శివకుమార్‌ను సీఎం సిద్ధరామయ్య హత్తుకున్న ఫోటోను సీఎంవో ఆఫీసు రిలీజ్ చేసింది. ఇక తర్వాత సిద్ధరామయ్య పాదాలను శివకుమార్ తాకారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే సీఎం సిద్ధరామయ్య తన పదవి నుంచి తప్పుకున్నారు.

# కర్నాటకలో ముఖ్యమంత్రి పదవి మూనాళ్ల ముచ్చటే

**ఐదేళ్లు నికరంగా పనిచేసిన వారు ముగ్గురే**

**ఒడిదుడుకుల రాజకీయంలో ఐదేళ్లు నిలబడని నేతలు**

**బెంగళూరు :** కర్ణాటకలో సీఎం మార్పుపై కొన్ని నెలలుగా సాగుతున్న ప్రచారానికి తెరపడింది. 2023లో ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన సిద్ధరామయ్య.. ఇప్పుడు ఆ కుర్చీని వదులుకోవడం ఖాయమయ్యింది. తన రాజీనామాను ఆయన గవర్నర్ కార్యదర్శికి అందచేశారు. దీంతో డికె శివకుఆర్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ ఇచ్చిన మాట ప్రకారం.. డీకే కొత్త సీఎంగా బాధ్యతలు స్వీకరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయనే ఖరారయితే ఆయన పదవిలో రెండేళ్లు మాత్రమే ఉంటారు. అసలు కర్ణాటకలో పూర్తి పదవీకాలం సీఎం సీటులో కొనసాగడం ఒక ఘనత అనే చెప్పవచ్చు. 1956 నుంచి కేవలం ముగ్గురు నేతలు మాత్రమే పూర్తికాలం పదవిలో కొనసాగారు. కాంగ్రెస్ నేత ఎస్. నిజలింగప్ప రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1956లో ఏడాదికిపైగా ఆ పదవిలో ఉన్న ఆయన.. 1962లో మరోసారి ఆ బాధ్యతలు స్వీకరించారు. 1968 వరకు అంటే ఐదేళ్ల 345 రోజులు అధికారంలో కొనసాగారు. అదేపార్టీకి చెందిన డి. దేవరాజ్ అర్స్ 1972 నుంచి 1977వరకు, తర్వాత సిద్ధరామయ్య 2013 నుంచి 2018 వరకు పూర్తికాలం ముఖ్యమంత్రులుగా కొనసాగారు. అయితే 1973 వరకు మైసూరు రాష్ట్రంగానే ఉండేది. అనంతరం కర్ణాటకగా పేరు మార్చారు. ఇదిలాఉంటే.. కర్ణాటకలో అతి తక్కువ కాలం పనిచేసిన ముఖ్యమంత్రులూ ఉన్నారు. ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాని సందర్భాల్లో ఎన్నికల అనంతరం పొత్తులు కుదిరినా.. అవి నిలబడలేదు. దాంతో ప్రభుత్వాలు కూలిన సందర్భాలున్నాయి.

2007లో యడియూరప్ప కేవలం వారం రోజులే సీఎం పదవిలో ఉన్నారు. భాజపా–జేడీఎస్ కూటమిలో సయోధ్య లేక ప్రభుత్వం కూలిపోయింది. వీరేంద్రపాటిల్ రాజీనామా చేయడంతో 1971లో కొన్నివారాల పాటు ఎస్‌ఆర్ కాంతి ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్–జేడీఎస్ నేతృత్వం కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ధరమ్ సింగ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఏడాదిపైగా ఆ కుర్చీలో కొనసాగినా.. కూటమిలోని వైరుద్ధ్యాలతో ఆ ప్రయాణం సవ్యంగా సాగలేదు. దాంతో ఆయన 2006లో పదవిని కోల్పోయారు. పార్టీలో అంతర్గత రాజకీయాల కారణంగా భాజపా సదానందగౌడను పక్కనపెట్టడంతో 2012లో జగదీశ్ శెట్టర్ ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత అసెంబ్లీ గడువు ముగిసింది.

# హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

**చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం**


**అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి**

**ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు**

**ప్రపంచ భద్రత కోసం ప్రయత్నిస్తున్నాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు**

**మాస్కో:** ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హర్మూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు. "ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జలమార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. "హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు" అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. "ప్రపంచంలోని మిగతా దేశాల్లాగే ఒమన్ కూడా ప్రవర్తించాలి. లేకపోతే మేం చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రభుత్వ మీడియా ఓ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక అవగాహన ఒప్పందం కుదిరిందని, యుద్ధ పరిస్థితులను తగ్గించే దిశగా రెండు దేశాలు ముందడుగు వేసాయని పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని కథనంలో పేర్కొన్నారు. అలాగే హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు 30 రోజుల్లో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకల పర్యవేక్షణను ఇరాన్, ఒమన్ సమన్వయంతో నిర్వహిస్తాయని కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను అమెరికా వైట్ హౌస్ పూర్తిగా ఖండించింది. "ఇరాన్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా ప్రచారం చేస్తున్న కథనాలు పూర్తిగా అబద్ధాలు. వారు విడుదల చేశామంటున్న అవగాహన ఒప్పందం పూర్తిగా కల్పితం అని వైట్ హౌస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇరాన్ మీడియా కథనాలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేసింది.



మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ అంశంపై స్పందించారు. అమెరికా ఇప్పటికీ దౌత్య మార్గానికే ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. "దౌత్య చర్చలే ఎప్పుడూ మొదటి ఎంపిక. ఒప్పందం కుదిరే అవకాశం ఉంటే మేము సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. ఇటీవల కొన్ని చర్చల్లో పురోగతి కనిపించిందని, రాబోయే గంటలు, రోజుల్లో పరిస్థితి మరింత స్పష్టమవుతుందని తెలిపారు. అయితే చర్చలు విఫలమైతే అమెరికాకు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయని రూబియో హెచ్చరించారు. అమెరికా భద్రతా ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అయినప్పటికీ యుద్ధం కంటే చర్చల ద్వారానే పరిష్కారం కోరుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలక మార్గంగా ఉంది. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచ దేశాలకు వెళ్లే భారీ స్థాయి ముడి చమురు, సహజ వాయువు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలపై తక్షణ ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్, అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత అస్థిరతకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు చర్చలు, మరోవైపు సైనిక హెచ్చరికలు కొనసాగుతుండటంతో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# పరిస్థితులను అంచనా వేయకపోవడంతో భారీ మూల్యం

ఐపీఎల్ 2026 సీజన్‌లో లీగ్ దశ అంతా దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు.. ప్లేఆఫ్స్‌లో మాత్రం తీవ్ర నిరాశ కలిగించింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 47 పరుగుల తేడాతో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. సీజన్ మొత్తం దూకుడైన ఆటతో టైటిల్ ఫేవరెట్‌గా గుర్తింపు పొందిన ఆరెంజ్ ఆర్మీ.. కీలక సమయంలో తడబడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ముఖ్యంగా జట్టు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, బౌలింగ్ వైఫల్యం, టాప్ ఆర్డర్ కుప్పకూలడం ఈ ఓటమికి ప్రధాన కారణాలుగా కనిపించాయి. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ హై టెన్షన్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే పిచ్ పరిస్థితులను సరిగా అంచనా వేయకపోవడం జట్టుకు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై రాజస్థాన్ బ్యాటర్లు హైదరాబాద్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ప్రత్యేకంగా 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. మరోవైపు ధ్రువ్ జురెల్ అర్ధశతకంతో జట్టుకు బలమైన మద్దతు ఇచ్చాడు. ఈ ఇద్దరి దూకుడు కారణంగా రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. హైదరాబాద్ బౌలర్లు మ్యాచ్ మొత్తం లైన్ అండ్ లెంగ్త్ కోల్పోయి పరుగులు ధారాళంగా సమర్పించుకున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్ నాలుగు ఓవర్లలో వికెట్ తీయకుండానే 64 పరుగులు ఇచ్చాడు. సాకిబ్ హుస్సేన్ కూడా భారీగా పరుగులు సమర్పించాడు.



ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసినప్పటికీ అతని ఎకానమీ జట్టుకు నష్టం కలిగించింది. కీలక సమయాల్లో బౌలర్లు ఒత్తిడి సృష్టించలేకపోవడంతో రాజస్థాన్ స్కోరు అదుపుతప్పింది. 244 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. రాజస్థాన్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలోనే హైదరాబాద్ టాప్ ఆర్డర్‌ను కుదేలు చేశాడు. అభిషేక్ శర్మ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరగా, ట్రావిస్ హెడ్ కూడా త్వరగానే అవుటయ్యాడు. ఇషాన్ కిషన్ కొంతసేపు పోరాడినా పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. పవర్‌ప్లే ముగిసే సరికి 57 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోవడంతో హైదరాబాద్ పూర్తిగా ఒత్తిడిలో పడిపోయింది. తర్వాత మిడిల్ ఆర్డర్‌పై ఆశలు పెట్టుకున్న అభిమానులకు కూడా నిరాశే ఎదురైంది. హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, సలీల్ అరోరా కొంత పోరాటం చేసినప్పటికీ భారీ లక్ష్యాన్ని చేధించేందుకు అవసరమైన భాగస్వామ్యాలు నెలకొల్పలేకపోయారు. రాజస్థాన్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ మ్యాచ్‌పై పట్టును మరింత బిగించారు. ఫలితంగా సన్‌రైజర్స్ 19.2 ఓవర్లలో 196 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ ఓటమితో సన్‌రైజర్స్ అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. సోషల్ మీడియాలో జట్టుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసిన జట్టు.. నాకౌట్ మ్యాచ్‌లో మాత్రం ఒత్తిడిని తట్టుకోలేకపోయిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, బౌలింగ్‌లో క్రమశిక్షణ లేకపోవడం, బ్యాటర్లు బాధ్యతగా ఆడకపోవడం కలిసి హైదరాబాద్ జట్టుకు భారీ నష్టాన్ని మిగిల్చాయి.

# సత్తా చాటిన భారత అథ్లెట్లు!

మహిళా షూటర్ ఈషా సింగ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. జర్మనీ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్?కప్? మ్యూనిచ్?లో ఈషా కొత్త బెంచ్? మార్క్ క్రియేట్ చేసింది. 25 మీటర్ల మహిళల పిస్టల్ ?ఈవెంట్?లో ఈషా 50కిగానూ 43 స్కోర్ చేసింది. ఈ ఈవెంట్?లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. దీంతో సరికొత్త రికార్డుతోపాటు ఈషా స్వర్ణ పతకం గెలుచుకుంది. రెండో రోజు జరిగిన పోటీలో 21ఏళ్ల ఈషా, జర్మనీకి చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ డోరీన్ వానెకాంప్‌తో పోటీ పడింది. 5 పాయింట్ల తేడాతో ప్రత్యర్థిని ఓడించిన ఈషా గోల్డ్ పట్టేసింది. ఒలింపిక్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఈషా ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించింది. తొలి మూడు సిరీస్‌లలోనూ పర్ఫెక్ట్ స్కోర్లు సాధించి, ప్రత్యర్థులపై భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. ఈ క్రమంలోనే కిమ్ యే-జి (కొరియా) నెలకొల్పిన 42 పాయింట్ల ప్రపంచ రికార్డును ఈషా బద్దలు కొట్టింది. ఇక ఈ పోటీలో మూడో స్థానంలో నిలిచిన మిరోస్లావా (బల్గేరియా) మిన్‌చెవా కాంస్య పతకాన్ని గెలుచుకుంది. స్వర్ణ పతకం గెలిచిన తర్వాత ఇషా సింగ్ మాట్లాడుతూ, "నాకు మ్యూనిచ్ చాలా ముఖ్యమైనది. ఇక్కడ షూటింగ్ పోటీలలో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. టాప్-8 లోకి రావడం అంత సులభం కాదు. నేను ఇక్కడికి రావడం ఇది మూడోసారి. అందుకే ఈసారి ఎలాగైనా గెలవాలని కోరుకున్నాను" అని తెలిపింది. అలాగే ఫైనల్ మ్యాచ్? సందర్భంగా ఒత్తిడి గురించి మాట్లాడుతూ, "నేను అస్సలు ప్రశాంతంగా లేను. ఒకానొక సమయంలో నా ఎడమ చేయి వణికింది. చాలా భయం వేసింది. కానీ మన క్రీడలో ఆ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. అనుభవం అంటే అదే" అని



ఈషా పేర్కొంది. మరోవైపు భారత పారాఅథ్లెట్ సుమిత్ అంటిల్ కూడా రికార్డు సృష్టించాడు. బెంగళూరు వేదికగా జరుగుతున్న 8వ ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో, సుమిత్ క్రీడా ప్రపంచాన్ని నివ్వెరపరిచే అద్భుత ఘనతను అందుకున్నాడు. భారత ఈ స్టార్ జావెలిన్ త్రోయర్ తన కెరీర్‌లో ఏడోసారి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి, చరిత్ర పుటల్లో మరో సువర్ణ అధ్యాయాన్ని లిఖించాడు. బుధవారం శ్రీ కంఠీరవ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఖీ64 విభాగం పోటీలో 27ఏళ్ల సుమిత్ 74.82 మీటర్ల భారీ త్రో విసిరి వరల్డ్ రికార్డ్ నెలకొల్పాడు. పారా అథ్లెట్లలో ఇదే లాంగెస్ట్? త్రో. ఇదివరకు కూడా ఈ విభాగంలో అత్యధిక దూరం బల్లెం విసిరిన రికార్డు కూడా సుమిత్?పైనే ఉంది. 2023 ఆసియా పారా గేమ్స్‌లో అతడు 73.29 మీటర్ల దూరం విసిరి అప్పుడు రికార్డు కొట్టాడు. దీన్ని తాజాగా బ్రేక్ చేశాడు. అయితే 2019 నుంచి అతడు ఈ విభాగంలో వరుసగా ప్రపంచ రికార్డులను నెలకొల్పుతూనే ఉన్నాడు. 2019లో ఇటలీలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్‌తో సుమిత్ ప్రస్థానం ప్రారంభమైంది. అక్కడ అతను 61.32 మీటర్ల త్రో తో తొలిసారి ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఆ తర్వాత 2021లో జరిగిన టోక్యో పారాలింపిక్స్?లో స్వర్ణ పతకాన్ని గెలుచుకునే క్రమంలో మూడుసార్లు ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. ఆ పోటీలో సుమిత్ వరుసగా 66.95 మీటర్లు, 68.08 మీటర్లు, 68.55 మీటర్ల త్రోలు విసిరి చరిత్ర సృష్టించాడు. అదే సంవత్సరం ఆఖర్లో ఇండియన్ ఓపెన్‌లో 68.62 మీటర్ల త్రో తో మరో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఆపై 2023 హాంగ్‌జౌ ఆసియా పారా గేమ్స్‌లో 73.29 మీటర్ల త్రో తో సుమిత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. తాజాగా బెంగళూరులో 74.82 మీటర్ల దూరం విసిరి మళ్లీ తన రికార్డును తానే బద్దలు కొట్టాడు.


# హార్దిక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ డిలీట్



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా షాకింగ్ డెసిషన్ తీసుకున్నాడు. బుధవారం సాయంత్రం ఆయన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది. హార్దిక్ పేజీని ఓపెన్ చేస్తే "సారీ, ఈ పేజీ అందుబాటులో లేదు" అనే మెసేజ్ వస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 40 మిలియన్లకు పైగా ఫాలోవర్లను కలిగిన ఆయన అకౌంట్ డిలీట్ కావడం వెనుక ఐపీఎల్ 2026 వైఫల్యాలే కారణమని తెలుస్తోంది. ఈ సీజన్ లో ఐదుసార్లు ఛాంపియన్స్ అయిన ముంబై టీమ్ దారుణంగా విఫలమైంది. లీగ్ స్టేజ్ లో ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలు మాత్రమే సాధించి పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకే కాకుండా హార్దిక్ పాండ్యాకు వ్యక్తిగతంగా కూడా చాలా నిరాశాజనకంగా సాగింది. గాయాలు, ఫామ్ లేమితో ఇబ్బంది పడిన ఆయన ఆడిన 8 ఇన్నింగ్స్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేయగలిగాడు. బౌలింగ్‌లోనూ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేక కేవలం 3 వికెట్లు మాత్రమే పడగొట్టారు. కెప్టెన్ గా, ప్లేయర్ గా ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఆయనపై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ఈ మానసిక ఒత్తిడిని తట్టుకోలేకనే ఆయన ఇన్‌స్టాగ్రామ్ నుండి తప్పుకుని ఉంటారని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.టీమిండియా మాజీ బ్యాటర్ వసీం జాఫర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ముంబై ఇండియన్స్ ఫ్యూచర్ ప్లాన్స్ పై స్పందించాడు. వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్ లో హార్దిక్ పాండ్యాను ముంబై కెప్టెన్‌గా కొనసాగించడం తనకు ఇష్టం లేదని ఓపెన్‌గా చెప్పాడు. అయితే ఫ్రాంచైజీ ఆయనను జట్టులోనే రీటైన్ చేసుకోవాలని సూచించాడు. కెప్టెన్సీ ప్రెజర్ లేకపోతే హార్దిక్ తన పర్సనల్ గేమ్ పై ఫోకస్ పెట్టి బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వగలరని అభిప్రాయపడ్డాడు. హార్దిక్ ప్లేస్ లో కొత్త కెప్టెన్ ఎవరనే ప్రశ్నకు, ఈ స్టేజ్ లో ముంబైకి కొత్త లీడర్‌ను ఎంపిక చేయడం అంత ఈజీ కాదన్నాడు.మొత్తం 10 జట్లు ఉన్న ఐపీఎల్ పాయింట్ల పట్టికలో ముంబై ఇండియన్స్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. లక్నో సూపర్ జైంట్స్ కంటే మాత్రమే ముంబై మెరుగ్గా ఉంది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 30 పరుగుల తేడాతో ఓడిపోవడంతో ఈ సీజన్ లో ముంబైకి ఇది 10వ ఓటమిగా నమోదైంది. వరుస ఓటముల తర్వాత హార్దిక్ పాండ్యా తన అకౌంట్‌ను తొలగించడం క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అకౌంట్ డిలీషన్ తాత్కాలికమా లేక శాశ్వతమా అనే విషయంపై హార్దిక్ టీమ్ నుండి ఎలాంటి క్లారిటీ రాలేదు.

# వైభవ్ సూర్యవంశీకి ముంబై ఇండియన్స్ బంపర్ ఆఫర్..


ఐపీఎల్ 2026 సీజన్లో తన బ్యాటింగ్?తో రికార్డులన్నింటినీ బ్రేక్ చేస్తున్న 15 ఏళ్ల రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ పేరు ప్రస్తుతం దేశవ్యాప్తంగా మారుమోగిపోతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 12 సిక్సర్లతో 97 పరుగులు బాది, ఒకే సీజన్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే. ఈ రేంజ్ పర్ఫార్మెన్స్ తర్వాత వైభవ్‌కు పాపులారిటీతో పాటు సోషల్ మీడియాలో కొన్ని రూమర్స్ కూడా అంతే వేగంగా చుట్టుముట్టేస్తున్నాయి. ప్రస్తుతం ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఒక షాకింగ్ వార్త తెగ హల్‌చల్ చేస్తోంది. ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ.. భవిష్యత్తు సీజన్లలో వైభవ్ సూర్యవంశీని తమ జట్టులోకి లాగేసుకోవడానికి ఒక భారీ ఆఫర్ ఇచ్చిందని ప్రచారం జరుగుతోంది. ముంబైలో వైభవ్‌కు ఏకంగా రూ.30 కోట్ల విలువైన లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను ముంబై ఇండియన్స్ యాజమాన్యం గిఫ్ట్‌గా ఆఫర్ చేసిందని, దీనిపై ఇరు పక్షాల మధ్య చర్చలు కూడా ముగిశాయని కొన్ని వీడియోలు, పోస్టులు వైరల్ అవుతున్నాయి. అయితే ఈ క్లెయిమ్ వెనుక ఉన్న అసలు సత్యాన్ని పరిశీలిస్తే సోషల్ మీడియా మైండ్ గేమ్స్ ఎలా ఉంటాయో అర్థమవుతుంది. ఈ ఐపీఎల్ 2026 లో వైభవ్ సూర్యవంశీ ఆడిన ఆటతీరు మామూలుగా లేదు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓపెనర్‌గా వస్తూ 240 కి పైగా స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను చెడుగుడు ఆడుకుంటున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. హైదరాబాద్‌పై కేవలం 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదిన ఈ చిన్నోడు.. ప్రస్తుతం టోర్నమెంట్‌లో అత్యధికంగా 680 పరుగులతో సగర్వంగా ఆరెంజ్ క్యాప్?ను తన దగ్గరే ఉంచుకున్నాడు. ఇంత క్రేజ్ ఉంది కాబట్టే, ముంబై ఇండియన్స్ అతనికి రూ.30 కోట్ల ఫ్లాట్ ఆఫర్ చేసిందనే వార్తను అందరూ నిజమేనని నమ్మేశారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టమైంది. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ గానీ, లేదా స్వయంగా వైభవ్ సూర్యవంశీ గానీ ఇలాంటి ఆఫర్ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం కూడా ఒక జట్టులో ఉన్న ప్లేయర్‌కు వేరే ఫ్రాంచైజీ ఇలాంటి రహస్య ఆఫర్లు ఇవ్వడానికి



వీల్లేదు. ఐతే ఈ రూమర్ ఎలా పుట్టిందంటే.. ఇటీవల వైభవ్ ముంబై నగరంలో ఒక లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను సొంతంగా కొనుగోలు చేశాడు. దాని అసలు విలువ సుమారు రూ.2.5 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ఉంటుంది. ఈ ప్రాపర్టీ ఇన్వెస్ట్‌మెంట్‌ను కొందరు సోషల్ మీడియా ఆకతాయిలు ముంబై ఇండియన్స్ ఆఫర్‌గా మార్చేసి, రూ.3 కోట్లను కాస్తా రూ.30 కోట్లుగా పెంచి ఫేక్ ప్రచారం మొదలుపెట్టారు. లలిత్ మోదీ పేరుతో కూడా కొన్ని ఫేక్ పోస్టులు ఎక్స్‌లో దర్శనమిచ్చాయి. ప్రస్తుతానికైతే వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ రాయల్స్ జట్టులోనే అత్యంత కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. అతను జట్టును వీడి వెళ్లే ప్రసక్తే లేదు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను మట్టికరిపించిన రాజస్థాన్ రాయల్స్.. మే 29న జరగబోయే అత్యంత కీలకమైన క్వాలిఫైయర్ 2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే, డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో ఫైనల్ ఫైట్‌కు రాజస్థాన్ అర్హత సాధిస్తుంది. వైభవ్ తన పూర్తి ఫోకస్‌ను ఈ మ్యాచ్‌పైనే పెట్టాడు.

# ఐపీఎల్‌లో హనీ ట్రాప్ కలకలం..

ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ.. తెరవెనుక వివాదాలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ నెల ప్రారంభంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మీడియా సమావేశంలో ఉపయోగించిన హనీ-ట్రాప్ అనే పదం క్రికెట్ వర్గాల్లో పెద్ద దుమారానికి కారణమైంది. ఈ వ్యాఖ్యలు బయటకు రాగానే సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు షికారు చేశాయి. కొందరు ఆకతాయిలు ఏకంగా ఐపీఎల్ క్రికెటర్ల భార్యలు, పార్ట్‌నర్లను టార్గెట్ చేస్తూ ట్రోలింగ్, వేధింపులకు దిగడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ వివాదంపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ తాజాగా స్పందిస్తూ కీలక వివరణ ఇచ్చారు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్లో ఎలాంటి హనీ-ట్రాపింగ్ ఉదంతాలు తమ దృష్టికి రాలేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ అనేది అత్యంత పారదర్శకంగా, స్వచ్ఛంగా సాగుతున్న టోర్నమెంట్ అని, ఇలాంటి లేనిపోని పుకార్లను నమ్మవద్దని ఆయన అభిమానులను కోరారు. అయితే ఈ సీజన్లో ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్, ఫ్రాంచైజీల మేనేజ్‌మెంట్ వైపు నుంచి కొన్ని క్రమశిక్షణా ఉల్లంఘనలు, ప్రోటోకాల్ వివాదాలు జరిగిన మాట నిజమేనని బీసీసీఐ అంగీకరించింది. ఇలాంటి సంఘటనలను ముందే అరికట్టకపోతే టోర్నమెంట్‌తో పాటు బోర్డు ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా 10 ఐపీఎల్ ఫ్రాంచైజీల సీఈఓలకు ఒక సుదీర్ఘమైన హెచ్చరిక లేఖ రాశారు. ఆటగాళ్ల భద్రత, లీగల్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని అపరిచిత వ్యక్తులను హోటల్ గదుల్లోకి రానివ్వకూడదని, యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్ కచ్చితంగా పాటించాలని అందులో ఆదేశించారు. లీగ్ సాఫీగా సాగుతోందని చెబుతూనే, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఈ-సిగరెట్ లేదా వేపింగ్ చేసిన ఉదంతాన్ని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రస్తావించారు. టీవీ లైవ్ బ్రాడ్‌కాస్ట్‌లో రియాన్ పరాగ్ వేప్ పట్టుకుని కనిపించడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. ఇలాంటి చిన్నపాటి సంఘటనలను మనం ముందే నివారించాల్సి ఉండాల్సిందని, ఆ ఒక్క వివాదం మినహా ఈ సీజన్లో ఎలాంటి పెద్ద తప్పులు



జరగలేదని ఆయన అన్నారు. సెక్రటరీ దేవజిత్ సైకియా చేసిన నిర్దిష్ట వ్యాఖ్యల గురించి తనకు పూర్తి సమాచారం లేదని, దానిపై ఆయనే మాట్లాడాలని ధుమాల్ పేర్కొన్నారు. వివాదాలను పక్కనబెడితే, ఆట పరంగా ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత అద్భుతంగా సాగిందని ఐపీఎల్ చైర్మన్ కొనియాడారు. మునుపటి సీజన్ల లాగే, ఈసారి కూడా లీగ్ స్టేజ్ చివరి రోజు వరకు ఏ ఏ నాలుగు జట్లు ప్లే-ఆఫ్స్‌కు క్వాలిఫై అవుతాయో ఎవరికీ అర్థం కాలేదని, అదే ఐపీఎల్ కి ఉన్న అసలైన బ్యూటీ అని ఆయన అన్నారు. మ్యాచ్‌ల క్వాలిటీ, ఆటగాళ్ల ప్రదర్శన ఈసారి నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# చిన్న నిర్మాతలను పట్టించుకోవడం లేదు

## నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్‌లో ఇటీవల నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య కొనసాగుతున్న 'పర్సంటేజ్ విధానం' వివాదం పెద్ద చర్చగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు స్టార్ నిర్మాతలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాజమండ్రిలో కలవడం ఇండస్ట్రీలో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ భేటీపై ఇప్పుడు నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, సితార ఎంటర్‌టైన్మెంట్స్ నాగవంశీ, ఫైన్ స్క్రీన్స్ సాహు గారపాటి, వృద్ధి సినిమాస్ వెంకట్ సతీశ్ కిలారు, ఎస్ఎల్వీ సినిమాస్ చెరుకూరి సుధాకర్ తదితర ప్రముఖ నిర్మాతలు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లలో 'పర్సంటేజ్ విధానం' అంశంపై చర్చించినట్లు సమాచారం. అయితే ఈ భేటీలో చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలకు ప్రాతినిధ్యం లభించలేదని నిర్మాత ధీరజ్ మొగిలినేని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన 'సమ్మర్ హాలిడేస్' సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ విషయంపై స్పందించారు. 'మాకు కూడా చాలా సమస్యలు ఉన్నాయి. రూ.100 కోట్లకు పైగా బడ్జెట్‌తో సినిమాలు తీసే పెద్ద నిర్మాతల సమస్యలు వేరు. చిన్న, మీడియం రేంజ్ సినిమాలు నిర్మించే నిర్మాతల సమస్యలు మరోలా ఉంటాయి. పవన్ కళ్యాణ్ గారిని కలిసేందుకు వెళ్లినప్పుడు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మమ్మల్ని ఎవర్నీ పిలవలేదు. కేవలం వాళ్లే వెళ్లారు' అంటూ ధీరజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన అభిప్రాయాన్ని వివరించేందుకు ఆయన ఆసక్తికర ఉదాహరణ కూడా చెప్పారు. 'జూబ్లీహిల్స్‌లో 1000 గజాల ప్లాట్‌లో రూ.10 కోట్లతో ఇల్లు కట్టుకునేవారి సమస్యలు ఒకలా ఉంటాయి. మణికొండలో 250 గజాల ప్లాట్‌లో ఇల్లు కట్టుకునేవాడి సమస్యలు మరోలా ఉంటాయి. ఇద్దరూ ఇళ్లే కడుతున్నారు కానీ పరిస్థితులు, అవసరాలు వేరు. అలానే పెద్ద సినిమాలు తీసేవారి సమస్యలు వేరు.. చిన్న నిర్మాతల సమస్యలు వేరు' అని వ్యాఖ్యానించారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న పర్సంటేజ్ వివాదంలో చిన్న నిర్మాతల ఇబ్బందులను ఎవరూ సరిగా అర్థం చేసుకోవడం లేదని ధీరజ్ అన్నారు. త్వరలోనే చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలంతా కలిసి పవన్ కళ్యాణ్‌ను కలసి తమ సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పైరసీ సమస్యపై కూడా ఆయన స్పందించారు. సినీ పరిశ్రమకు పైరసీ పెద్ద ముప్పుగా మారిందని, దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా మాట్లాడేందుకు పవన్ కళ్యాణ్ సహకారం తీసుకుంటామని వెల్లడించారు.



# నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన లేటెస్ట్ హీస్ట్ థ్రిల్లర్ మూవీ 'కర' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయింది. మంచి అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్‌లో డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకుంటుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. అలాగే ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో కూడా స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో ఈ సినిమాను వీక్షించే అవకాశం దక్కింది. 'కర' సినిమాలో ధనుష్ తనదైన స్టైల్‌లో ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. హీస్ట్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో సస్పెన్స్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌ను మిళితం చేస్తూ దర్శకుడు విఘ్నేష్ రాజా కథను రూపొందించారు. అయితే కథనం నెమ్మదిగా సాగడం, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను పూర్తిగా ఎంగేజ్ చేయలేకపోవడం వంటి కారణాలతో థియేటర్లలో ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ చిత్రంలో 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటించింది. ధనుష్‌తో ఆమె కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ప్రముఖ నటులు సూరజ్ వెంజరాముడు, కేఎస్ రవికుమార్, జయరామ్ కీలక పాత్రల్లో కనిపించారు. వీరి నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. ముఖ్యంగా థ్రిల్లింగ్ సన్నివేశాల్లో ఆయన సంగీతం సినిమాకు మరింత ఉత్కంఠను తీసుకువచ్చింది.

# సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా

## మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్

24 ఏళ్ల వయసులో పెద్ద కుమార్తె రెనీని దత్తత తీసుకున్నప్పుడు ఎదుర్కొన్న విమర్శలను, ఇబ్బందులను బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ తాజాగా గుర్తుచేసుకుంది. ఒక సింగిల్ మదర్‌గా తల్లి కావాలనే తన నిర్ణయం వల్ల కెరీర్ ముగిసిపోతుందని అందరూ భావించారని, చివరికి తన మేనేజర్ కూడా తనను వదిలేసి వెళ్లిపోయాడని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుస్మితా సేన్ మాట్లాడుతూ.. 'నేను రెనీని దత్తత తీసుకున్నప్పుడు నా మేనేజర్ నన్ను వదిలి పారిపోయాడు. 'నీకు కెరీర్ పట్ల సీరియస్ నెస్ లేదు.. 24 ఏళ్లకే తల్లి అయిన వ్యక్తికి నేను మేనేజర్‌గా ఉండలేను' అని చెప్పాడు. అంతేకాదు, ఇకపై నాకు హీరోయిన్‌గా అవకాశాలు రావని, కేవలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే మిగిలిపోతానని చాలామంది హెచ్చరించారు అని సుస్మితా చెప్పుకొచ్చింది. అయితే తనకు పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించనప్పటికీ, మాతృత్వమే తనను మరింత బలోపేతం చేసిందని సుస్మితా చెప్పారు. కూతురు వచ్చిన తర్వాతే నా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ సినిమాలు ఇచ్చాను. రెనీని దత్తత తీసుకున్న తర్వాత 'ఆంఖే', 'మై హూ నా', 'మైనే ప్యార్ క్యూ కియా' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించాను. ఇటీవలి కాలంలో 'ఆర్య' వెబ్ సిరీస్, 'తాలి' బయోపిక్‌లతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన నటనతో అలరించాను అంటూ సుస్మితా చెప్పుకొచ్చింది. ఇక సుస్మితా సేన్ జీవితంలో మాతృత్వానికి ఎప్పుడూ మొదటి స్థానమే ఉంటుంది. 2010లో ఆమె 'అలీషా' అనే మరో అమ్మాయిని కూడా దత్తత తీసుకున్నారు. వీరిద్దరితో కలిసి తనదైన ఒక అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. సుస్మితా పెద్ద కుమార్తె రెనీ కూడా ప్రస్తుతం యాక్టింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. భయం లేకుండా, ఒదిగి ఉండటాన్ని తన తల్లి నుంచే నేర్చుకున్నానని రెనీ పలు సందర్భాల్లో చెప్పారు. 1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన సుస్మితా సేన్, ఆ తర్వాత తన వ్యక్తిగత నిర్ణయాలపై వచ్చిన విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా, అనుకున్నది సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.







# భాగ్యశ్రీ బోర్సే గురించి అలాగే అనుకుంటున్నారు మరి!

భాగ్యశ్రీ బోర్సే .. పాల సరస్సులో పూసిన తెల్లకలువలాంటి అందం. అమరశిల్పి జక్కన ఊహకి కూడా అందని శిల్పం. మబ్బులను .. మెరుపులను కలిపి చేసినట్టుగా కనిపించే రూపం. చోళులు .. చాళుక్యుల కాలం నాటి శిల్పాల వరుసలో తప్ప, ఈ మధ్య కాలంలో ఎవరూ ఎక్కడా చూడని ఒక లావణ్య విశేషం. విశాలమైన కళ్లతో విన్యాసాలు చేస్తూ ఆమె యూత్ హృదయాలను కొల్లగొట్టేస్తోంది. అలాంటి భాగ్యశ్రీ బోర్సే గురించి మాట్లాడుకోని కుర్రాళ్లు ఉండరనే చెప్పాలి. తెరపై భాగ్యశ్రీని చూసిన కుర్రాళ్లంతా ఈ అమ్మాయికి నటన తెలియక పోయినా ఫరవాలేదు. అలా తెరపై కనిపిస్తూ ఉంటే చాలానే అనుకుంటారు. అందువల్లనే పెద్దగా సక్సెస్ లు లేకపోయినా, అవకాశాలు మాత్రం వెతుక్కుంటూనే వస్తున్నాయి. వచ్చే నెల చివరి వారంలో ఈ సుందరి 'లెనిన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖిల్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, భారీ విజయాన్ని అందుకోవడం ఖాయమనే ఒక టాక్ బలంగానే వినిపిస్తోంది. అయితే ఇక్కడ మరో విశేషం ఏమిటంటే, 'పెద్ది' సినిమాలో భాగ్యశ్రీ కూడా మెరిసి ఉంటే బాగుండేదనే ఒక టాక్ ఇప్పుడు షికారు చేస్తోంది. 'పెద్ది'లో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా, ఐటమ్ సాంగ్ లో శృతిహాసన్ సందడి చేయనుంది. మార్కెటింగ్ పరంగా చూసుకుంటే, మేకర్స్ నిర్ణయం సరైనదే అయినా, గ్లామర్ పరంగా చూసుకుంటే, భాగ్యశ్రీ కూడా ఎక్కడో ఒక చోట మెరిసే ఛాన్స్ ఇచ్చి ఉంటే బాగుండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చరణ్ తరువాత సినిమాలోనైనా ఈ బ్యూటీకి ఛాన్స్ దొరుకుతుందేమో చూడాలి మరి.

# లేలేత అందాలతో మాయ చేస్తున్న ఆషికా రంగనాథ్!

అవకాశం తలుపు తట్టాలే కానీ నిరూపించుకోవడం ఎంత పని.. అని తమను తాము ప్రూవ్ చేసుకుంటున్న వారిలో ఆషికా రంగనాథ్ కూడా ఒకరు. తొలిసారి కళ్యాణ్ రామ్ హీరోగా వచ్చిన అమిగోస్ అనే చిత్రం ద్వారా ఇషికా పాత్రతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఆషికా రంగనాథ్ మొదటి సినిమాతోనే తన లేలేత అందాలతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇక తర్వాత నాగార్జున, రాజ్ తరుణ్, అల్లరి నరేష్ కాంబినేషన్లో విజయ్ బిన్నీ దర్శకత్వం వహించిన నా సామిరంగా సినిమాలో వరమహాలక్ష్మి అలియాస్ వరాలు పాత్రతో ఊహించని పాపులారిటీ దక్కించుకుంది. 2024 సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలా రెండు తెలుగు చిత్రాలతో ఊహించని క్రేజ్ దక్కించుకున్న ఆషికా రంగనాథ్ ఈ ఏడాది భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించింది. ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించ లేకపోయింది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రలో కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న రవితేజ ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు కానీ ఇది ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ స్క్రీన్ ప్రెజెంట్స్ కి అభిమాను,లు ప్రేక్షకులు ముగ్ధులయ్యారు. ఆమె గ్లామర్ డోస్ కి హీటెక్కిపోయారు.

# ఆర్టీసీ విలీనంపై ప్రభుత్వానికి వినతి

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నాయకులు



హైదరాబాద్, మే 28: టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వ విలీన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నాయకులు గౌరవ ముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ను బుధవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రఘురాం రెడ్డి కూడా పాల్గొన్నారు. జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, ఉపాధ్యక్షుడు ఎం. థామస్ రెడ్డి, సహ కన్వీనర్లు బి. యాదగిరి, వి. బాబు, ఎన్. బుద్ధ విశాల్, జి. రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆర్టీసీ విలీనంపై ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను వివరించి, యూనియన్ ఎన్నికల కంటే ముందుగా జూన్ 2న విలీనానికి సంబంధించి అపాయింటెడ్ డేట్ ప్రకటించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తుందని స్పష్టం చేశారు.

విలీన విధివిధానాల రూపకల్పన కోసం అధికారులు, కార్మిక సంఘాలతో కమిటీ ఏర్పాటు చేసి ప్రక్రియను సక్రమంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఇబ్బందులు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన ఆయన, ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి విలీనం సజావుగా జరిగేలా తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. విలీనంపై కార్మికుల్లో నెలకొన్న సందిగ్ధ పరిస్థితులను ఎంతో ఓపికగా విని, స్పష్టత ఇవ్వడం పట్ల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. యావత్ ఆర్టీసీ కార్మికుల తరపున వేం నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

### బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్



హుస్నాబాద్,జనత న్యూస్:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు, ఉపాధ్యాయులు బోధనలో మరింత పారదర్శకతతో వ్యవహరించాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల మనుగడ, విద్యార్థుల భవిష్యత్తుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఉచిత విద్యతో పాటు ఉచిత యూనిఫారాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఆటస్థలాలు, ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తున్నప్పటికీ.. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపే ఎందుకు మొగ్గు చూపుతున్నారో పాలకులు, అధికారులు ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు.తమ పార్టీ తరపున క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులను పరామర్శించినప్పుడు పలు చేదు నిజాలు వెలుగుచూశాయని రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులే తమ పిల్లలను సర్కారు బడుల్లో ఎందుకు చదివించడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని, వారి ప్రశ్నల్లో పూర్తి న్యాయం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన లోపించిందా, లేక అక్కడ అసభ్యకర, అసాంఘిక కార్యకలాపాలు, వ్యసనాలకు తావుందా అనే భయాందోళనలు తల్లిదండ్రుల్లో నెలకొన్నాయని, ఈ విధమైన అభద్రతా భావాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు.బడిబాట కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉదయాన్నే వాడవాడలా తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలని ప్రచారం చేస్తున్నారని, కానీ దురదృష్టవశాత్తూ దాదాపు 90 శాతం మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లోనే చదువుతున్నారని విమర్శించారు. ఈ ద్వంద్వ విధానం వల్లే సామాన్యులకు ప్రభుత్వ విద్యపై నమ్మకం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించి ప్రజలకు నమ్మకం కలిగించాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, వేధింపులు జరగకుండా విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా తరగతి గదుల్లో నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. పేద, నిరుపేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులు, పాలకులు పూర్తి బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

### జూన్ 2న స్పష్టమైన ప్రకటన చేయాలి

### టీఎంయూ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంపీ రెడ్డి డిమాండ్

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



హుస్నాబాద్, జనత న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు.. సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియపై జూన్ 2న స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి ఎంపీ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం హుస్నాబాద్‌లో నిర్వహించిన టీఎంయూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కమిటీ ఎన్నికల అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ కార్మికుల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టించేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను ఆ తర్వాత నిర్వహించుకోవచ్చని, ముందుగా విలీన ప్రక్రియను పూర్తి చేసేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని పరిగణనలోకి తీసుకుని, జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విలీనంపై అధికారిక ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.

#### నూతన కమిటీ నియామకం

టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎంపీ రెడ్డి తెలిపారు.రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, జిల్లా ఇన్‌ఛార్జిగా ఎంపీ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజియన్ అధ్యక్షులుగా జి.పి. సింగ్, రీజియన్ కార్యదర్శి ఏ.వి.ఆర్. రెడ్డి,రాష్ట్ర సీవీపీగా కె.ఎస్. రెడ్డి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాధ్యులు మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధనకై టీఎంయూ పక్షాన రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# జ్యేష్ఠ అధికమాసం సందర్భంగా ఘనంగా అధిక వాయినాల మహోత్సవం

### 33 మంది ముత్తైదువులకు వాయినాల సమర్పణ




కరీంనగర్: జ్యేష్ఠ అధికమాసాన్ని పురస్కరించుకుని వాసవి వనిత వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో అధిక వాయినాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ అశోక్‌నగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 33 మంది బ్రాహ్మణ ముత్తైదువులకు అధికమాస వాయినాలు సమర్పించారు. తినుబండారాలు, పండ్లు, వస్త్రాలు తదితర వాయినాలను అందజేశారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 33 రకాల అధిక వాయినాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి మాత జీవిత చరిత్ర పారాయణం కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐఈసీ అధికారి జంధ్యం మాధవి--మధుకర్, జిల్లా సమన్వయకర్త ఎల్లంకి ప్రదీప్, ప్రాంతీయ అధ్యక్షురాలు సూర గీత, ప్రాంతీయ కార్యదర్శి మాడిశెట్టి ఉమాదేవి--గోపాల్, క్లబ్ అధ్యక్షురాలు గంప హారిణి, ప్రధాన కార్యదర్శి కేశెట్టి విశాల, కోశాధికారి ముస్త్యాల సమత, ఉపాధ్యక్షులు బొడ్ల సుప్రియ, సిరిపురం మాధురి, కార్యక్రమ బాధ్యులు వొజ్జల రాజమణి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జంధ్యం మాధవి-మధుకర్ సహకారం అందించగా, శీతల పానీయాలను మురికి భాగ్యలక్ష్మి-శ్రీనివాస్, కాసనగొట్టు భాగ్యలక్ష్మి-శంకర్ అందించారు. 33 చీరలను ఇట్ట సాహితీ-శ్రీనాథ్ సమకూర్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాతలు, సభ్యులకు వాసవి వనిత వాగ్దేవి క్లబ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అయ్యే వరకు పోరాటం: థామస్ రెడ్డి






కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారంరెడ్డి థామస్ రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని కృషి భవన్‌లో జరిగిన తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రాంతీయ కమిటీ సమావేశం గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి రమణారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఈడీ, ఆర్ఎం సమావేశంలో సమ్మె సందర్భంగా ఒప్పుకున్న పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. జూన్ నెల వేతనంతో కొత్త వేతన సవరణ అమల్లోకి వస్తుందని, బకాయిలను తర్వాత చెల్లిస్తామని యాజమాన్యం తెలిపినట్లు పేర్కొన్నారు. కార్మికుల పక్షాన పనిచేసే ఏకైక సంఘం తెలంగాణ మజ్దూర్ యూనియన్ అని, కార్మికులందరూ సంఘాన్ని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కరీంనగర్ జోనల్, ప్రాంతీయ కమిటీలను ప్రకటించారు. జోనల్ అధ్యక్షుడిగా శంకర్ రెడ్డి, ప్రాంతీయ అధ్యక్షుడిగా సింగ్, కార్యదర్శిగా ఏవీఆర్ రెడ్డిని నియమించారు. అలాగే ప్రాంతీయ పరిధిలోని 11 డిపోల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్యారేజ్ కమిటీలను ప్రకటించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఆర్ఎం బి. రాజుకు పరిచయం చేశారు. తర్వాత నాయకులు ఆర్టీసీ వైద్యశాలను సందర్శించి అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిలుమోజు వెంకటేశ్వర్లు, ఎంపీ రెడ్డి, మనోహర్, కేకే రెడ్డి, కరుణ, సుజాత, గోలి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ముమ్మర వాహన తనిఖీలు

### 48 మందిపై మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు నమోదు



కరీంనగర్, మే 28: బక్రీద్ పండుగ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ముమ్మర నాఖాబంది నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన ఈ ప్రత్యేక వాహన తనిఖీలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 1,479 వాహనాలను తనిఖీ చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 48 మందిపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నంబర్ ప్లేట్లు సరిగా లేని 60 వాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 115 మంది వాహనదారులకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోరారు. నగర భద్రత కోసం నిర్వహిస్తున్న తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగాల భర్తీపై కేంద్రానికి శ్రద్ధ లేదు

### ఎస్ఎఫ్ఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్



హుస్నాబాద్,జనత న్యూస్: కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ.. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై లేదని ఎస్ఎఫ్ఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ విమర్శించారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత 12 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేసిందో స్పష్టం చేస్తూ తక్షణమే 'శ్వేతపత్రం' విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. కేంద్రం మాత్రం అడ్డుఅదుపు లేకుండా నిత్యావసరాలు, ఇంధన ధరలను పెంచుతూ సామాన్యులపై మోయలేని భారం మోపుతోందని మండిపడ్డారు. నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యమంటూ అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం.. యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.దేశంలో రోజురోజుకూ నిరుద్యోగం పెరిగిపోతుండటంతో యువత నిరాశకు గురై పెడదోవ పడుతున్నారని, కుటుంబ పోషణ భారమై ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ.. వాటిని భర్తీ చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు కేంద్రం కొమ్ముకాస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వానికి నిరుద్యోగులపై నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, నిత్యం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించి సామాన్య ప్రజలను ఆదుకోవాలని లక్ష్మణ్ నాయక్ కోరారు.

# తడిసిన ధాన్యాన్నీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

## రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, మే 28: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించిన దృశ్య సమీక్ష సమావేశంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లాల వారీగా సమీక్ష చేపట్టినట్లు తెలిపారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. కరీంనగర్, గంగాధర, చొప్పదండి, రామడుగు, గన్నేరువరం మండలాల్లోని పలు కొనుగోలు కేంద్రాల నుంచి తడిసిన ధాన్యాన్ని స్వీకరించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 2 లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇప్పటికే రూ.488.52 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, హమాలీలు, లారీలు, నిల్వ సదుపాయాలు, ఆన్‌లైన్ నమోదు వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తవడంతో వాటిని మూసివేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన కేంద్రాల్లో కూడా కొనుగోళ్లు వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని, రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలి

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదు: పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్




కరీంనగర్, మే 28: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి, రాష్ట్రానికి కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతి, రైతులకు చెల్లింపులు, మిల్లులకు ధాన్యం తరలింపు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే 115 కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన కేంద్రాల్లో కూడా త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలని, మిల్లుల్లో కూడా సత్వరమే అన్‌లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంట వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని స్పష్టం చేశారు. అధికారులంతా సమన్వయంతో పక్కా ప్రణాళికతో పనిచేయాలని, కొనుగోళ్ల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టార్పాలిన్లు, హమాలీలు, లారీలు తదితర అవసరాల్లో ఎలాంటి కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల డీఎం రజనీకాంత్, సహకార అధికారి రామానుజాచార్యులు, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయకపోతే అధికారుల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్: కరీంనగర్ నియోజకవర్గంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేయకపోతే జిల్లా అధికారుల ఇళ్ల ఎదుట ధాన్యం పోసి ఆందోళన చేపడతామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఆయన కరీంనగర్ నియోజకవర్గంలోని పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. తొలుత కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆయనకు రైతులు తమ గోడును వివరించారు. నెలన్నర రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే గంగుల వెంటనే జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఏఎంసీలోని గోదాం నంబర్--7ను ధాన్యం నిల్వ కోసం కేటాయించాలని కోరారు. అనంతరం పౌరసరఫరాల అధికారులను కేంద్రానికి పిలిపించి కొనుగోళ్లలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. హమాలీలు, లారీల కొరత ఉ ందని అధికారులు తెలపడంతో గ్రామంలోని ట్రాక్టర్లను రవాణాకు వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యం తరలింపునకు కృషి చేశారు. తదుపరి రూరల్ మండలంలోని చేగూర్తి గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గంగుల అక్కడ తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా వాహనాల కొరత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మే 5 నాటికే కొనుగోళ్లు పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారని, ప్రస్తుతం మే నెలాఖరు వచ్చినా కొనుగోళ్లు పూర్తికాలేదని ఆరోపించారు. అకాల వర్షాలతో తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో తడిసిన, తడవని మొత్తం ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేయాలని, లేనిపక్షంలో అధికారుల ఇళ్ల ఎదుట ధాన్యం పోసి నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెంద్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్షెడ్ ప్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి, ఫ్యాక్స్ డైరెక్టర్ లక్ష్మయ్య, మహేందర్, సుంకిశాల సంపత్ రావు, రంగారెడ్డి, కోటేశ్వర్, వినయ్, అరె శ్రీకాంత్, భద్రయ్య, రామ్ రెడ్డి, నేతి రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు చల్లని కబురు

## రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం

**హైదరాబాద్,మే28 :** తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించనున్నాయని వెల్లడించింది. ఈ రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాగల మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్తరించడానికి ముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. అందువల్ల రుతుపవనాలు పూర్తిగా ప్రవేశించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# రైతుగా మారిన టెక్కీ

## పిడుగుపాటుకు గురై హఠాన్మరణం

**బెగళూరు,మే28 :** సాఫ్ట్‌వేర్ జాబ్‌ను వదిలి వ్యవసాయ రంగంలోకి దిగిన ఒక వ్యక్తి పొలంలో పిడుగుపాటుకు గురై మరణించాడు. ఈ విషాద ఘటన బుధవారం కర్ణాటకలో చోటుచేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, మడికేరి టౌన్‌కు చెందిన రోషన్ బాలకృష్ణ ఇటీవలే సాఫ్ట్‌వేర్ జాబ్‌కు రాజీనామా చేసి వ్యవసాయ రంగంలోకి దిగారు. తన స్నేహితుడితో కలిసి పనిచేస్తున్నారు. వ్యవసాయ యంత్రాల మార్కెటింగ్ కూడా చేస్తున్నారు. ఈ క్రమంలో తన కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు నిర్ణయించిన ఆయన మైసూరులోని ఒక పొలాన్ని పరిశీలించేందుకు వెళ్లారు. ఆయన వెంట భార్య, కొడుకు కూడా వెళ్లారు. ఈ క్రమంలో పొలం సమీపంలోని చెట్టు నుంచి మామిడి పండును ఆయన కోసేందుకు ప్రయత్నిస్తుండగా పిడుగు పడింది. దీంతో, కుప్పకూలిన రోషన్ ఘటనా స్థలంలోనే మరణించారు. ఈ ఘటనలో మరో వ్యక్తి కూడా స్వలంగా గాయపడ్డారు. బాధిత కుటుంబానికి జిల్లా విపత్తు నిర్వహణ విభాగం రూ.5 లక్షల పరిహారాన్ని ప్రకటించింది. ఇందులో రూ.4 లక్షలు రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధి నుంచి, మిగతా మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధి నుంచి బాలకృష్ణ కుటుంబానికి అందజేయనున్నారు.

# కేరళంలో ఇడి అధికారులపై దాడి

## 8మందిని అరెస్ట్ చేసినట్లు రాష్ట్ర డిజిపి వెల్లడి

**తిరువనంతపురం,మే28 :** కేరళం మాజీ సీఎం పినరయి విజయన్ నివాసంలో ఈడీ రెయిడ్స్ సందర్భంగా అధికారులపై దాడికి యత్నించిన 8 మందిని అరెస్టు చేశామని రాష్ట్ర పోలీస్ చీఫ్ ఎ. చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇతర నిందితులను ఇప్పటికే గుర్తించామని కూడా తెలిపారు. హోం మంత్రి రమేశ్ చెన్నితాలతో సమావేశం అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని హోం మంత్రి ఆదేశించారని అన్నారు. బుధవారం

ఈడీ రెయిడ్స్ గురించి తెలియగానే భారీ స్థాయిలో పోలీసులను పంపించామని కూడా పోలీస్ చీఫ్ తెలిపారు. 'తాము వస్తున్నట్టు ఈడీ అధికారులు ముందుగా మాకు చెప్పలేదు. కానీ ఆపరేషన్ మొదలవగానే మేము భద్రత కోసం సెక్యూరిటీని పంపించాము' అని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ కేరళ పోలీసులు దాదాపు 300 మందిపై కేసులు పెట్టారు. అనుమతిలేకుండా గుమిగూడటం, ప్రభుత్వ అధికారులపై దాడి, అక్రమ నిర్బంధం, హత్యాయత్నం తదితర అభియోగాలతో కేసులు నమోదు చేశారు. మ్యూజియమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రకారం, ఈడీ అధికారులపై నిందితులు కర్రలతో దాడి చేశారు. ఈ క్రమంలో ఒక అధికారి చేయికి గాయమైంది. ఈడీ వాహనం అద్దాలు పగిలిపోయాయి. ఈ దాడిలో కారు డ్రైవర్ కూడా గాయపడ్డారు. పరిస్థితి అదుపు చేసేందుకు ప్రయత్నించిన కేరళ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులను కూడా నిరసనకారులు టా÷-గ్గ÷ట్ చేశారు. నిరసన కారుల వల్ల దాదాపు రూ.3 లక్షల మేర నష్టం జరిగినట్టు తెలుస్తోంది. సీఎంఆర్ఎల్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మాజీ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబసభ్యుల ఇళ్లల్లో ఈడీ బుధవారం ఈ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# మధుబని రైల్వే స్టేషన్‌లో ప్రమాదం

## ఖాలీ బోగీలో చెలరేగిన మంటలు

పాట్నా,మే28 : బీహార్ మధుబని రైల్వే స్టేషన్‌లో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జయనగర్-ఉద్నా అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రైలు అగ్నిప్రమాదానికి గురైంది. ఓ ఖాళీ బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే బోగీ మొత్తం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్లాట్‌ఫామ్ నంబర్-3పై షంటింగ్ పనుల నిమిత్తం రైలు నిలిచి ఉన్న సమయంలో ప్రమాదం జరిగింది. దీంతో అధికారులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మధుబని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో భయాందోళనలు నెలకొన్నాయి. రైల్వే సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సుమారు పది అగ్నిమాపక వాహనాలు రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాయి. గంటపాటు శ్రమించి వారు మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంపై సమస్తిపూర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ జ్యోతి ప్రకాశ్ మిశ్రా స్పందించారు. రైల్వే యంత్రాంగం ప్లాట్‌ఫామ్ ప్రాంతాన్ని ఖాళీ చేయించి విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో అసాంఘిక శక్తుల ప్రమేయంపైనా ఆరా తీస్తున్నట్లు జ్యోతి ప్రకాశ్ మిశ్రా చెప్పారు. ఇదిలా ఉండగా.. 2022లో అదే ఎ÷-లాట్‌ఫామ్‌పై నిలిచి ఉన్న స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురై ఐదు కోచ్‌లు దహనమయ్యాయి.

# నాలుగు రాష్ట్రాలకు బిజెపి అధ్యక్షుల నియామకం

**న్యూఢిల్లీ,మే28 :** భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది. ఈ మేరకు గురువారం పంజాబ్, హరియాణా, ఢిల్లీ, త్రిపుర రాష్ట్ర విభాగాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ వివరాలు వెల్లడించింది. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రాను నియమించింది. పంజాబ్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కేవల్ సింగ్ ధిల్లాన్ పేరును ప్రకటించింది. హరియాణా అధ్యక్షురాలిగా అర్చనా గుప్తాను, త్రిపుర బీజేపీ అధ్యక్షుడిగా అభిషేక్

దేబ్‌రాయ్‌ను నియమించింది. తొలిసారి ఎంపీ అయిన హర్ష్ మల్హోత్రాకి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది. ప్రస్తుతం ఆయన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. తూర్పు ఢిల్లీ నియోజకవర్గానికి హర్ష్ మల్హోత్రా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దేశ రాజధానిలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేందుకు మల్హోత్రాను అధ్యక్షుడిగా ప్రకటించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com